క్లుప్తంగా

భరతనాట్యంలో వరల్డ్ రికార్డు



విద్యార్థికి ప్రశంసాపత్రం అందజేస్తున్న హెచ్‌ఎం

హుజూర్‌నగర్ : పట్టణంలోని గ్రీన్ ఉడ్ స్కూల్ విద్యార్థిని తాటి మనోజ్ఞ భరతనాట్యంలో వరల్డ్ రికార్డులో పేరు నమోదు చేసుకుంది. సోమవారం ఇంటర్నేషనల్ కర్ణాటక మ్యూజిక్ అండ్ డాన్స్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ భాష సంస్కృతి శాఖ, దేవాలయ శాఖ సంయుక్తంగా ప్రపంచవ్యాప్తంగా నిర్వహించిన భరతనాట్యం లైవ్ కాంటెస్ట్‌లో పాల్గొని అద్భుతమైన నత్య ప్రదర్శన చేసినందుకు గాను పది ప్రపంచ రికార్డుల్లో విద్యార్థి పేరు నమోదు చేస్తుకున్నట్లు హెచ్‌ఎం లూర్దుమరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మనోజ్ఞను అభినందించి ప్రశంసాపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటాక్ క్విజ్‌లో 'తేజ' విద్యార్థుల ప్రతిభ



ప్రశంసాపత్రాలు అందుకుంటున్న విద్యార్థులు

కోదాడరూరల్ : హైదరాబాద్‌లోని సాలార్జంగ్ మ్యూజియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఇంటాక్ హెరిటేజ్ క్విజ్ పోటీల్లో కోదాడ పట్టణ పరిధిలోని కొమరబండలో గల తేజ విద్యాలయ విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపాల్ రమ సోమవారం తెలిపారు. దృశ్య, శ్రవణ పద్ధతిలో నిర్వహించిన ఈ క్విజ్ పోటీల్లో తమ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సునంద్‌వర్ధాన్‌రెడ్డి, సృజన్‌గుప్తాలు ఉత్తమ ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. వీరు తెలంగాణ ఇంటాక్ కన్వీనర్ అనురాధారెడ్డి చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు, మెమెంటోతో పాటు పలు పుస్తకాలు అందుకున్నట్లు తెలిపారు.

అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

కోదాడరూరల్ : మండలంలోని దోరకుంటలో శ్రీఅభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడకు చెందిన రాయపుడి వెంకటనారాయణ సోదరులు వారి తల్లిదండ్రులు నాగేశ్వరరావు- ఉదయలక్ష్మీల జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ చింత కవితారాధారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

యువత సేవా కార్యక్రమాల్లో ముందుండాలి



ఆర్థికసాయం అందజేస్తున్న పంతంగి జానీ

గరిడేపల్లి : యువత సేవా కార్యక్రమాల్లో ముందుండాలని పంతంగి జానీ అన్నారు. మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన కొండి నాగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని కుటుంబ సభ్యులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని గుర్తించిన జానీ వారి కుటుంబానికి సోమవారం రూ. 8వేల ఆర్థికసహాయం అందజేశారు. కార్యక్రమంలో చామకూరి అంజి, రెడ్డిపల్లి సైదులు, చెరుకూరి వీరబాబు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



ఈదులవాగుతండాలో ప్రచారం నిర్వహిస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

మునగాల : అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కోదాడ నియోజకవర్గ అభ్యర్థి పద్మావతిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని ఈదులవాగు తండా, నేలమర్రి, వెంకట్రాంపురం, తాడువాయిలో ఇంటింటి ప్రచారం నిర్వహించినట్లు యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జిల్లేపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సారెడ్డి నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించినట్లు తెలిపారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

● ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

మునగాల : కోదాడలో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించడానికి నాయకులు, కార్యకర్తలు నెల రోజుల పాటు సైనికుల్లా పనిచేయాలని టీపీసీసీ మాజీ అధ్యక్షుడు, ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి కోరారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన సుమారు వందమంది కార్యకర్తలు బీఆర్‌ఎస్ పార్టీకి గుడ్‌బై చెప్పి సోమవారం మునగాల శివారులోని శివాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఆయన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో రేపాల సర్పంచ్ పల్లి రమణ -వీరారెడ్డి దంపతులు, నర్సింహులగూడెం ఎంపీటీసీ సభ్యురాలు షేక్ మదార్‌బీ -వహీద్ దంపతులతో పాటు మునగాలకు చెందిన గ్రంథాలయ రీడర్స్ ఫోరం అధ్యక్షుడు గండు అంజయ్య, పలువురు వార్డు సభ్యులు ఉన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ కోదాడలో కాంగ్రెస్ అభ్యర్థి పద్మావతి గెలుపునకు మాజీ ఎమ్మెల్యే చందర్‌రావు శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నాడని కొనియాడారు. మండలంలో జెడ్పీటీసీ ప్రమీల -శ్రీనివాస్ దంపతులు, ఎంపీపీ బిందు -నరేందర్ రెడ్డి దంపతులు అనుచరులతో తమ కాంగ్రెస్‌లో చేరడం సంతోషంగా ఉందన్నారు. కోదాడ ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ అవినీతి, అరాచకాలు ఈ నాలుగున్నర ఏళ్లలో పెచ్చుమీరాయన్నారు. గుడిబండలో దళితబంధు పథకంలో జరిగిన అవినీతి సీఎం కేసీఆర్‌కు తెలిసినప్పటికీ తిరిగి కోదాడ టికెట్ బొల్లం



హుజూర్‌నగర్ : కాంగ్రెస్ పార్టీలో చేరిన వారితో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

కు కేటాయించడం సిగ్గుచేటన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వి.చందర్‌రావు, గౌడ సంఘం రాష్ట్ర నాయకుడు కేఎల్‌ఎన్.ప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి, నాయకులు నల్ల పాటి శ్రీనివాస్, ఎలక నరేందర్‌రెడ్డి, ఉప్పుల జానకిరెడ్డి, వేనేపల్లి వీరబాబు, ఈదారావు, కాసర్ల వెంకట్, కోటేశ్వరరావు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఎంపీ ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్, మేళ్లచెరువు, కిష్టాపురంనకు చెందిన పలువురు సోమవారం ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో ఎంపీ వారికి కాంగ్రెస్ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో పప్పుజాన్, కొండారెడ్డి, సురేష్, నాగిరెడ్డి, గురుస్వామి తదితరులు ఉన్నారు. ఆదివారం రాత్రి చింతలపాలెం, దొండపాడు గ్రామాలకు చెందిన పలువురు ఎంపీ ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు.



మునగాల : సర్పంచ్ రమణ -వీరారెడ్డి దంపతులను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎంపీ ఉత్తమ్

కాంగ్రెస్‌లోకి దేవ్లాతండా సర్పంచ్

పాలకవీడు : మండలంలోని దేవ్లాతండా సర్పంచ్, బీఆర్‌ఎస్ పార్టీ నాయకుడు డి.సుమన్ సోమవారం ఎంపీ ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఉత్తమ్ ఆయనకు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఎంపీపీ భూక్యా గోపాల్, మండల అధ్యక్షుడు సుబ్బారావు, మోతీలాల్, సైదా, కృష్ణానాయక్, కోట్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

నడిగూడెం : రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని రామాపురంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలపై ప్రచారం నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన నాయకులు, కార్యర్తలకు, రాబోయే వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం

హుజూర్‌నగర్‌రూరల్ : బీఆర్‌ఎస్ పార్టీ తొమ్మిదేళ్ల పాలనలో అభివృద్ధి శూన్యమని సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగన్నగౌడ్ ఆరోపించారు. సోమవారం మండలంలోని బూరుగడ్డ మాచవరంలో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ కమిటీ సమావేశంలో పీసీసీ అధికార ప్రతినిధి అల్లం ప్రభాకర్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. గత ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయలేదన్నారు. తండ్రి, కొడుకులది అంతా దోచుకోవడం, దాచుకోవడమేనని విమర్శించారు. వచ్చే నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, డీసీసీబీ మాజీ డైరెక్టర్ ఈడ్పుగంటి సుబ్బారావు,



సమావేశంలో మాట్లాడుతున్న ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగన్నగౌడ్

మాజీ జెడ్పీటీసీ గల్లా వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ బాల్దూరి సందీప్, నాయకులు బాచిమంచి గిరిబాబు, గెల్లి రవి, ఆదేర్ల శ్రీనివాసరెడ్డి, వెంకయ్య, బాలకృష్ణ, భిక్షం, గురవయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

బీసీల పక్షపాతి సీఎం కేసీఆర్



సమావేశంలో పాల్గొన్న బీసీ సంఘం నాయకులు

కోదాడఅర్బన్ : బీసీల పక్షపాతి సీఎం కేసీఆర్ అని పలువురు బీసీ సంఘం నాయకులు పేర్కొన్నారు. సోమవారం కోదాడలోని బీసీ సంఘం నియోజకవర్గ నాయకుడు డాక్టర్ అనంతారపు బ్రహ్మం కార్యాలయంలో నిర్వహించిన బీసీ సంఘం నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆదివారం కోదాడకు వచ్చిన సీఎం కేసీఆర్ బీఆర్‌ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి రాగానే కోదాడలో రూ.10 కోట్లతో బీసీ భవన్ నిర్మిస్తానని హామీ ఇవ్వడం హర్షణీయమని అన్నారు. కోదాడ నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సబ్బండ వర్గాల ప్రజలందరూ ఏకమై బొల్లం మల్లయ్యను మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించి సీఎంకు కానుకగా ఇస్తామని పేర్కొన్నారు. సమావేశంలో ఆ సంఘం నాయకులు సాలేటి నాగేశ్వరరావు, ఈదుల కృష్ణయ్య, మట్టపలి శ్రీనివాస్‌గౌడ్, షేక్ రహీం, గట్ల కోటేశ్వరరావు, గోపాల్, రాధాకృష్ణ, గుండెల సూర్యం, ముస్తఫా, నాగేశ్వరరావు, విక్రమ్, అజయ్, నర్సింహారావు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్, బీజేపీలను పారదోలాలి

హుజూర్‌నగర్‌రూరల్ : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్, బీజేపీ పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. మండలంలోని లక్కవరంలో 3వ వార్డు సభ్యుడు బొమ్మగాని సైదులు బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసి పలు కుటుంబాల వారితో కలిసి సోమవారం సీపీఎంలో చేరారు. ఈసందర్భంగా నాగార్జున రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సీపీఎంలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిత్యం పెంచే నిత్యావసర వస్తువుల రేట్లు తట్టుకోలేక ప్రజలు అల్లాడుతున్నారని అందుకే ఈ ఎన్నికల్లో ప్రజలు బీఆర్‌ఎస్, బీజేపీలను ఓడించి పారదోలాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం



సీపీఎంలోకి ఆహ్వానిస్తున్న మల్లు నాగార్జునరెడ్డి

లో పార్టీ మండల కార్యదర్శి పోషణబోయిన హుస్సేన్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, సైదులు, యాకూబ్, వెంకటచంద్ర, గోపరాజు, వెంకటయ్య, నర్సింహచారి, వెంకటేశ్వర్లు, సాంబయ్య, ఝూన్సీ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ సభను జయప్రదం చేయాలి

నేరేడుచర్ల : హుజూర్‌నగర్‌లో మంగళవారం జరిగే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అరిబంటి సురేష్‌బాబు కోరారు. సోమవారం మండలంలోని దిర్శించర్లలో జరిగిన బీఆర్‌ఎస్ పార్టీ గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, వైస్ ఎంపీపీ తాళ్లూరి లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, సర్పంచ్ మాధవి, బీఆర్‌ఎస్ నాయకులు రమేష్‌బాబు, నాగరాజు, సైదులు, శ్రీను, వినోద్‌కుమార్, అంజమ్మ, అంజి, సైదులు తదితరులు ఉన్నారు.

మఠంపల్లి : హుజూర్‌నగర్‌లో మంగళవారం జరిగే సీఎం కేసీఆర్ బహిరంగ సభను జయప్రదం చేయాలని బీఆర్‌ఎస్ నాయకులు కోరారు. ఈమేరకు మండలంలోని యాతవాకిళ్ల, రఘునాథపాలెం, లాలితండా, కొత్తతండా, తదితర గ్రామాల్లో



నేరేడుచర్ల : దిర్శించర్లలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సురేష్‌బాబు

సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఐరుగు పిచ్చయ్య, కృష్ణంరాజు, నవీన్‌నాయక్, సర్పంచ్‌లు కోలాహలం లక్ష్మీనరసింహరాజు, సునీతా లాలూనాయక్, జానిబీ, హఫీజ్‌ఖాన్, వెంకటేశ్వర్లు, భరత్‌నాయక్, సాముల పుల్లారెడ్డి, ఎల్లావుల నాగయ్యయాదవ్, లింగరాజు, నాగయ్య, సైదులు, శ్రీను, నరేష్, వెంకట్రాజు, కాశయ్య తదితరులు ఉన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా సీపీఎం

మోతె : కార్యకర్తల కుటుంబాలకు సీపీఎం అండగా ఉంటుందని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కందాల శంకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని రావిపహాడ్ గ్రామంలో సోమవారం నిర్వహించిన దేవరం వెంకటమ్మ దహన సంస్కార కార్యక్రమానికి ఆయన హాజరై ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ముల్కూరి గోపాల్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు సోమగాని మల్లయ్య, మధు, నాగయ్య, మల్సూర్, మాజీ ఎంపీటీసీ పద్మఅచ్చయ్య, లింగయ్య, యలమంచి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక

నడిగూడెం : మండలంలోని చాకిరాలలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మేకపోతుల నాగేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చేకూరు శివ, ఉపాధ్యక్షుడిగా గంటిపంగు నర్సింహారావు, ప్రధాన కార్యదర్శులుగా మాతంగి శ్రీను, యాతాకుల వెంకన్న, కోశాధికారిగా చేకూరు నాగరాజు, కార్యదర్శులుగా యాతాకుల అంజి, నూకపంగు లింగస్వామితో పాటు 10 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అదేవిధంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా యాతాకుల సునీల్, ఉపాధ్యక్షుడిగా చేకూరు మహేష్, మరో 10 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

పోలింగ్ కేంద్రాల తనిఖీ

మఠంపల్లి : అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు వృద్ధులు, వికలాంగులు, గర్భిణులు, తదితర ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు బృందం ఇన్‌చార్జ్, ఎంపీడీఓ జానకిరాములు తెలిపారు. సోమవారం మండలంలోని అల్లీపురం, కాల్వపల్లితండా, కొత్తతండా, పెదవీడు, సుల్తాన్‌పూర్‌తండా తదితర గ్రామాల్లోని పాఠశాలల్లోని పోలింగ్ కేంద్రాలను ఆయన ఎంసీసీ బృందంతో కలిసి తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంసీసీ అధికారులు ఏఎస్ఐ సైదులు, కార్యదర్శులు నరేందర్‌రెడ్డి, లక్ష్మణ్‌నాయక్," వాహెచ్ఎంలు తదితరులు ఉన్నారు.

బహుజనుల రాజ్యాధికారమే బీఎస్పీ ధ్యేయం

మోతె : బహుజనుల రాజ్యాధికారమే బీఎస్పీ ధ్యేయమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గోపి అన్నారు. సోమవారం మండలంలోని అన్నారిగూడెం, కరక్కాలయలగూడెం, విభళాపురం, తుమ్మగూడెం, గోపతండా గ్రామాల్లో బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కోదాడ నియోజకవర్గ బీఎస్పీ అభ్యర్థి పిల్లుట్ల శ్రీనివాస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ కోదాడ నియోజకవర్గ ఆర్గనైజింగ్ కార్యదర్శి గోపినాథ్, సాయి, నాగరాజు, మహేష్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పార్టీకి సర్పంచ్ రాజీనామా



బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసిన సర్పంచ్ సుజాత, శ్రీనివాస్‌రెడ్డి

చిలుకూరు : మండలంలోని జెర్రిపోతులగూడెం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నలబోలు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ నలబోలు సుజాత భార్యభర్తలిద్దరూ బీఆర్‌ఎస్ పార్టీ సభ్యత్వానికి, పదవులకు రాజీనామా చేస్తున్నట్లు సోమవారం విలేకరులకు తెలిపారు. తమతో పాటు బేతవోలు ప్రాథమిక సహకార సంఘం డైరెక్టర్ అనంతుల ప్రమీళాశ్రీనివాస్‌రావు, పలువురు బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. తాము వచ్చే నెల 3వ తేదీన ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పద్మావతి, వేనేపల్లి చందర్‌రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. అయితే సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన సుజాత ఆ తరువాత బీఆర్‌ఎస్‌లో చేరారు. ఇప్పుడు తిరిగి సొంతగూటికి చేరుతున్నారు.

డ్రై పోర్టు ప్రతిపాదనపై హర్షం

నడిగూడెం : కోదాడ నియోజవర్గంలో డ్రై పోర్టు ప్రతిపాదనను పరిశీలిస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇవ్వడం పట్ల ఎస్ఆర్ఐ జలగం సుధీర్ సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. కోదాడ ప్రాంతం అయిన నడిగూడెం మండలంలోని 190 సర్వే భూముల్లో డ్రై పోర్టు ఏర్పాటు చేయాలని 2015- 16 నుంచి ఆన్‌లైన్, ఆఫ్ లైన్ ద్వారా సీఎం కేసీఆర్, ఐటీ శాఖా మంత్రి కేటీఆర్‌కు వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు. డ్రై పోర్టు ఏర్పాటు చేస్తే నడిగూడెం, మునగాల, కోదాడ మండలాలకు చెందిన ఐదు వేల మంది యువతకు ఉపాధి లభిస్తుందని తెలిపారు.

సీఎం కేసీఆర్ వాగ్దానాలను అమలు చేశాం

● ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లో ఉప ఎన్నికల్లో గెలిచిన తర్వాత కృతజ్ఞత సభలో సీఎం కేసీఆర్ చేసిన ప్రతి వాగ్దానాన్ని, ప్రతి మాటను నిలబెట్టుకున్నామని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలో 31న మంగళవారం మధ్యాహ్నం 1 గంటకు నిర్వహించే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద భారీ బహిరంగ సభావేదిక, సభా ప్రాంగణం ఏర్పాట్లను, హెలిప్యాడ్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సభలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి గురించి వివరిస్తానే, మరల బీఆర్‌ఎస్ పార్టీ ప్రభుత్వానికి ఎందుకు ఓటు వేయాలో, మరోసారి ఎందుకు గెలిపించాలో, అదే సమయంలో కాంగ్రెస్ పార్టీకి ఓటు ఎందుకు వేయకూడదో కూడా వివరించి చెప్పటం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, కౌన్సిలర్ దొంగరి మంగమ్మ, నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, అమర్‌గౌడ్, అట్లూరి హరిబాబు, జేఎస్‌డీ సైదులు, నర్సింగ్ వెంకటేశ్వర్లు, దొడ్డా నర్సింహారావు, గుండా బ్రహ్మారెడ్డి, శివారెడ్డి, వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : హెలీప్యాడ్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

గరిడేపల్లి : మండల కేంద్రానికి చెందిన పెండెం వెంకయ్య, అప్పన్నపేటకు చెందిన పశ్య సంజీవరెడ్డి, నందిపాటి అరుణ, కానిస్టేబుల్ భూపతి శ్రీకాంత్‌లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే సైదిరెడ్డి పరామర్శించి మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా అప్పన్నపేట గ్రామానికి చెందిన లింగనబోయిన రామకృష్ణ, అమరవరపు చంద్రయ్య అనారోగ్యంతో బాధపడుతుండటంతో వారి ఇంటికి వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్, ఎంపీటీసీ కడియం స్వప్న, పీఏసీఎస్ చైర్మన్ రామయ్య, ఇస్సాక్‌రామ్, సైదులు, కృష్ణ, రామకృష్ణ, వీరయ్య, రాములు, వినోద్, సైదిరెడ్డి పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలతో అన్ని వర్గాలకు మేలు

● మాజీ ఎమ్మెల్యే పద్మావతి

కోదాడరూరల్ : కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పద్మావతి అన్నారు. సోమవారం మండలంలోని బీక్యాతండా, రామలక్ష్మీపురం, ఎర్రవరం, గణపవరంలో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఒక్క రూపాయి కమీషన్ తీసుకోకుండా సంక్షేమ పథకాలను అందజేస్తామని తెలిపారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం పలు ఉద్యోగాల పరీక్ష పేపర్లు లీకేజీ చేస్తూ నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటుందన్నారు. కోదాడ సభలో సీఎం కేసీఆర్ చెప్పిన మాయమాటలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. కాగా, ఆయా గ్రామాల్లో పలు పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వరప్రసాద్ రెడ్డి, ఇర్ల సీతారాంరెడ్డి, సర్పంచ్ వీరేపల్లి సుబ్బారావు, నాన్‌రాజ్, భాషా, రాములు, శ్రీనివాసరెడ్డి, సాగర్‌రెడ్డి, కన్నారెడ్డి, పాపిరెడ్డి, నర్సింహరెడ్డి, సుమన్‌రెడ్డి, రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌లోకి కోదాడ జెడ్పీటీసీ కృష్ణకుమారి

కోదాడ : అధికార బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన కోదాడ జెడ్పీటీసీ మండలపు కృష్ణకుమారి సోమవారం ఆ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం కోదాడలో జరిగిన కార్యక్రమంలో కోదాడ కాంగ్రెస్ అభ్యర్థి నలమాద పద్మావతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావుల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. దీంతో కోదాడ నియోజకవర్గంలో ఆరు మండలాల జెడ్పీటీసీ సభ్యులు కాంగ్రెస్‌లో చేరినట్లయింది. ఆమెతో పాటు కూచిపూడి మాజీ ఎంపీటీసీ శెట్టి రమాదేవి, భాస్కర్, పూర్ణచందర్‌రావు, తిరపతయ్య, రాయకృష్ణ, సన్నిధానం రమణ, నాంచారయ్యతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఏర్నేని బాబు, పాండురంగారావు, రామారావు, లక్ష్మీనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు!

గతంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే పద్మావతికి ముఖ్య అనుచరుడిగా ఉండి ఆ తరువాత కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యకు ముఖ్య అనుచరుడిగా మారిన రియల్ ఎస్టేట్ వ్యాపారి కూడా బీఆర్‌ఎస్‌ను వీడి



కోదాడ : కాంగ్రెస్ అభ్యర్థి పద్మావతి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న జెడ్పీటీసీ కృష్ణకుమారి



చిలుకూరు : కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు పద్మావతి, చందర్‌రావు

కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ఆయన అనుచరులు తెలిపారు. శుక్రవారం వరకు సీఎం సభ ఏర్పాట్ల కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఆదివారం సీఎం సభకు డుమ్మాకొట్టారు. సోమవారం ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి మునగాల మండలంలో పర్యటించడం చర్చనీయాంశంగా మారింది.

పద్మావతి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

చిలుకూరు : మండలంలోని ఆచార్యులగూడెం, పోలేనిగూడెం, చెన్నారిగూడెం గ్రామాల్లో బీఆర్‌ఎస్ పార్టీ నుంచి పలువురు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పోలేనిగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బాదె ఆంజనేయులు, యూత్ మాజీ మండల అధ్యక్షుడు లింగయ్య, బీఆర్‌ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తూనం నరేష్, ఆచార్యులగూడెం ఉప సర్పంచ్ సారెడ్డి నర్సిరెడ్డి, మత్స్య సొసైటీ చైర్మన్ కాంపాంటి సైదులు ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నుంచి మాజీ ఎమ్మెల్యేలు పద్మావతి, వేనేపల్లి చందర్‌రావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ బండ్ల ప్రశాంతీ కోటయ్య, జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీషానాగేంద్రబాబు, మాజీ ఎంపీపీ బజ్జూరి వెంకట్‌రెడ్డి, కీత వెంకటేశ్వర్లు, హనుమంతరావు, నాయకులు పాల్గొన్నారు.

ఎంసీపీఐ(యూ) నాయకుల ప్రచారం

నేరేడుచర్ల : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎంసీపీఐ(యూ) హుజూర్‌నగర్ అభ్యర్థి వస్కూల సైదమ్మను భారీ మెజార్టీతో గెలిపించాలని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ పార్టీ బీఎల్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నల్ల సూర్యప్రకాశ్, ఎంసీపీఐ (యూ) రాష్ట్ర కార్యదర్శి జాదెగోని రవి అన్నారు.



హుజూర్‌నగర్ : మాట్లాడుతున్న బీఎల్‌ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ నల్లా సూర్యప్రకాష్

సోమవారం ఎంసీపీఐ(యూ) ఆధ్వర్యంలో నేరేడుచర్ల నుంచి హుజూర్‌నగర్ వరకు నిర్వహించిన బైక్ ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంసీపీఐ(యూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుకన్య, జిల్లా కార్యదర్శి నజీర్, నాయకులు వరికుప్పల వెంకన్న, తాండ్రా కళావతి, వస్కూల మట్టయ్య, సోమన్న, కాశీ, గోపి, భరత్, చంద్రకళ, జ్యోతి, విశాలాంధ్ర, కరుణ తదితరులు ఉన్నారు.

హుజూర్‌నగర్ : కేంద్ర, రాష్ట్ర పాలకులు నియంతృత్వ పాలన సాగిస్తున్నారని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (బీఎల్‌ఎఫ్) రాష్ట్ర కన్వీనర్ నల్లా సూర్యప్రకాష్, ఎంసీపీఐ (యూ) రాష్ట్ర కార్యదర్శి గాదెగోని రవి అన్నారు. సోమవారం హుజూర్‌నగర్‌లో ఎంసీపీఐ (యూ) ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అనంతరం బీఎల్‌ఎఫ్ బలపరిచిన ఎంసీపీఐ (యూ) అసెంబ్లీ అభ్యర్థిని వస్కూల సైదమ్మను గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఏపూరు సోమన్న, కుంభం సుకన్య, వరికుప్పల వెంకన్న, నజీర్, వస్కూల మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

'బీజేపీకి పొత్తు పెట్టుకునే అవసరం లేదు'

కోదాడఅర్బన్ : కోదాడలో బీజేపీకి స్వయంగా పోటీ చేసే సత్తా ఉందని, ఏ పార్టీతో పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం లేదని పార్టీ సీనియర్ నాయకులు అన్నారు. సోమవారం కోదాడలో బీజేపీ నాయకురాలు నూనె సులోచన ఇంట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కోదాడలో జనసేనతో కానీ ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకుని పోటి చేయాల్సిన అవసరం కోదాడ బీజేపీకి లేదని వారు స్పష్టం చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ ముఖ్యమంత్రిని చేస్తానని అధిష్టానం ఇప్పటికే ప్రకటించిందని, బీజేపీ గెలుపు కోదాడ నుంచే ప్రారంభం అవుతుందని అన్నారు. కోదాడలో బీజేపీ బలంగా ఉందని స్పష్టం చేశారు. కోదాడలో బీజేపీ నుంచి



సమావేశంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

వడ్డెర కులానికి చెందిన ఒర్సు వెలంగి రాజు పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని పార్టీ అధిష్టానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కనగాల వెంకట్రామయ్య, భద్రంరాజు కృష్ణప్రసాద్, చిలుకూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సాహిత్య పాఠశాలలు నిర్వహించాలని తీర్మానం

హుజూర్‌నగర్ : ఉమ్మడి పది జిల్లాల్లో అభ్యుదయ రచయితల సంఘం (అరసం) సాహిత్య పాఠశాలలు నిర్వహించాలని రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తీర్మానించినట్లు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గండేల చంద్రశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలి పారు. వామపక్ష, కాంగ్రెస్ పార్టీల గెలుపు కోసం ప్రచారం నిర్వహించాలని తీర్మానించినట్లు పేర్కొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నడిగూడెం : మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన వికలాంగుడు పుల్లూరి రాముకు అదే గ్రామానికి చెందిన కుక్కడపు సతీష్ సోమవారం రెండు వేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి వేపూరి సుధీర్, నాయకులు విజయ్, రాజు పాల్గొన్నారు.